ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 22 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 342 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చెన్నై చేరుకున్న సీఎం రేవంత్ !!



# గాలి వాన దుమారం

### తెలంగాణలో వడగండ్ల వాన.. పలు జిల్లాలలో జలమయమైన రహదారులు



**పలు జిల్లాల్లో వర్షం, వడగళ్లు**
**కాగజ్‌నగర్లో గోడకూలి వృద్ధుడి మృతి**
**నేడు, రేపు పలు జిల్లాలకు వర్షసూచన**
**అప్రమత్తంగా ఉండండి**
**అధికారులకు సీఎం, సీఎస్ ఆదేశాలు**
**సీఎం రేవంత్, సీఎస్ ఆదేశాలు**



**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో పలు జిల్లాల్లో శుక్రవారం ఈదురు గాలులతో వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మంచిర్యాల,

### ఉగాది నుంచి రేషన్ షాపులలో

# సన్నబియ్యం పంపిణీ

### రేషన్ కార్డు దారులకు శుభవార్త..



**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.
కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి

## సీఎం రేవంత్‌తో హరీశ్‌రావు భేటీ

### పద్మారావుగౌడ్‌తో కలిసి సీఎం చాంబర్‌కు..



**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**
శాసనసభ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అగ్రనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ భేటీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలోని సీఎం చాంబర్ ఇందుకు వేదికైంది. దాదాపు అరగంటపాటు వీరి భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. అయితే

# తక్కువ వడ్డీకి రుణాలివ్వండి

### నాబార్డ్‌ను కోరిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద తగిన విధంగా సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ ని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని కోరారు.నేడు నాబార్డ్ ప్రతినిధుల బృందం రేవంత్ తో సమావేశమైంది.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారుమైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను



### కొత్త గురుకులాలపై

## స్పష్టత ఇవ్వాలి

### ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**
కొత్తగా నిర్మిస్తోన్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

## అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి.

### కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కులగణన డిమాండ్‌ను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్‌దేవ్ థోరట్‌తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు."ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో






### ధనా ధన్ క్రికెట్‌కి

## సర్వం సిద్ధం !

తొలి మ్యాచ్ కు వాన గండం..
ఆందోళనలో అభిమానులు

### తాగునీటి సరఫరాలో

## ఇబ్బందుల్లేవ్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క



# ఉగాది నుంచి రేషన్ షాపులలో
# సన్నబియ్యం పంపిణీ

ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు.

దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# గాలి వాన దుమారం

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం సాయంత్రం పలుచోట్ల గాలివానతో వర్షం కురిసింది. గాలి తీవ్రతకు వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కూలి పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నవ్‌గామ్ బస్తీలో ఇంటి గోడ కూలి దౌలత్(65) అనే వృద్ధుడు మృతి చెందాడు. కరీంనగర్ జిల్లాలోని పలుచోట్ల శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తీసుకువచ్చిన మక్కలు తడిసిపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలుచోట్ల వర్షం కురిసింది. పెద్దపల్లి జిల్లాలోనూ వర్షం కురిసింది. జగిత్యాల జిల్లాలోని కొన్ని మండలాల్లో వడగళ్ల వాన కురిసింది. మామిడికాయలు నేల రాలిపోయాయి. పొట్ట దశలో ఉన్న వరి పంట నేలవాలింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని ఫారెస్టు కార్యాలయం నుంచి ఎస్పీఎం గేటు వరకు చెట్లు విరిగి పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అకాల వర్షం పడింది. కామారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ వర్షం పడింది. లింగంపేట మండలం పోతాయిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో పిడుగు పాటుకు రెండు గేదెలు, మూడు మేకలు మృతి చెందాయి. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు రైతులు తీసుకొచ్చిన పసుపు బస్తాలు వర్షానికి తడిసి ముద్దగా మారాయి. మెదక్ ఉమ్మడి జిల్లాలో శుక్రవారం సాయంత్రం అక్కడక్కడా వర్షం కురిసింది. మెదక్ జిల్లా కేంద్రంలో పిడుగుపాటుకు బిల్డింగ్ పెచ్చులు ఊడి ఓ చిన్నారి గాయపడింది. కొల్చారం మండలం లో గాలి వానకు పలుచోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి. రాష్ట్రంలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, వడగళ్ల వానలు కొన్ని జిల్లాల్లో పడతాయని వెల్లడించింది. మేడ్చల్, సిద్దిపేట, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు వర్ష సూచన జారీ చేసింది. కాగా ఈదురు గాలులు, వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వడగళ్ల వాన కురిసిన జిల్లాల్లో అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఆమె సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎండలూ మండుతున్నాయి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాలలో శుక్రవారం 39.3 డిగ్రీలు, అలంపూర్‌లో 39.2 డిగ్రీలు, ధరూర్‌లో 39.1 డిగ్రీలు, గద్వాల, మల్దకల్ కేటీదొడ్డి, అయిజలలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

వడదెబ్బ తగిలి ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండ లం ర్యాకల్‌లో చోటు చేసుకున్నది. ర్యాకల్ గ్రామానికి చెందిన బోయిని లచ్చమ్మ (52) శుక్రవారం ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బ తగలడంతో స్పృహ తప్పి పడిపోయింది. నారాయణఖేడ్ వైద్యశాలకు తరలించగా.. అక్కడికిచేరుకునేసరికి మృతి చెందింది.

# సీఎం రేవంత్‌తో
# హరీశ్‌రావు భేటీ

సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం పద్మారావు పిలిస్తే తాను వెళ్లానని సీఎంతో భేటీ అనంతరం మీడియాతో హరీశ్‌రావు అన్నారు. కాగా, సీఎం చాంబర్ నిండా విజిటర్లు ఉండడంతో 15 నిమిషాలు తామేమీ మాట్లాడలేక పోయామని పద్మారావుగౌడ్ తెలిపారు. భేటీ సందర్భంగా తన నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హైస్కూలు, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరామన్నారు. ఇదిలా ఉండగా.. నియోజకవర్గాల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేల విషయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించడంలేదని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబసమేతంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిశారు.

అయితే తమ మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసమే తాము సీఎంను కలిశామని మల్లారెడ్డి అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మీడియాతో అన్నారు.

సూర్యాపేట జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎర్రవెల్లిలోని తన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణ, వరంగల్‌లో చేపట్టనున్న భారీ బహిరంగ సభ, ఇతర అంశాలపై ఆయన మాట్లాడారు. పార్టీ రజతోత్సవాలను విజయవం తం చేసేందుకు గులాబీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ముఖ్య నాయకులతో త్వరలోనే సమావేశం కానున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సమావేశంలో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గ్యాదరి కిషోర్‌కుమార్, సునీతా మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# తొలి రోజు 99.67% మంది హాజరు

**పదో తరగతి పరీక్షలు ప్రారంభం..**
**పరీక్షలపై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు**
**నాన్నను కోల్పోయిన దుఃఖాన్ని దిగమింగి పలు చోట్ల పరీక్ష రాసిన విద్యార్థినులు**
**మంచిర్యాలలో తెలుగు ప్రశ్నపత్రం బదులు హిందీ పేపర్ బండిల్**
**నల్లగొండలో వాట్సాపలో ప్రశ్నపత్రం!**

**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు, శుక్రవారం ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష 2,650 కేంద్రాల్లో సాఫీగా జరిగింది. మొత్తం 4.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 99.67 హాజరు శాతం నమోదైనట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేసే విధంగా పరీక్షలపై దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల ఫొటోలను కొందరు వాట్సాపలో సర్క్యులేట్ చేసి విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు.

వాట్సాపలో 'పది' తెలుగు ప్రశ్నపత్రం

నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో శుక్రవారం వాట్సాప్ గ్రూపుల్లో పదో తరగతి తెలుగు ప్రశ్నపత్నం చక్కర్లు కొట్టడం చర్చనీయాంశమైంది. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమవగా, అరగంటకే స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో ప్రశ్నపత్రం ప్రత్యక్షమైందన్న విషయం జిల్లా ఉన్నతాధికారులకు తెలిసింది. వాట్సాప్ గ్రూపుల్లో ఉన్న ప్రశ్నపత్రాన్ని నల్లగొండ డీఈవో బిక్షపతి శాలిగౌరారం ఎంఈవో సైదులుకు వాట్సాప్ చేశారు. వెంటనే ఆర్డీవో, ఇతర అధికారులు గీతాంజలి స్కూల్ పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. డీఈవో వాట్సాపలో పంపిన పేపర్‌పై ఉన్న వాటర్ మార్క్ నంబరు శాలిగౌరారం మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లోని నంబరుతో కలవకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని సెంటర్ల వద్ద విద్యాశాఖ, రెవెన్యూ అధికారులు, పోలీసులు తనిఖీలు చేశారు. చివరకు నకిరేకల్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో విధుల్లో ఉన్న వ్యక్తి ఒకరు ప్రశ్నపత్రాన్ని ఫొటో తీసి వాట్సాపలో వేరేవారికి పంపారని, అది అక్కడి నుంచి ఇతర గ్రూపులకు వెళ్లిందని నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఈ అంశంపై నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డిని 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా తాను శాలిగౌరారంలోని కేంద్రాల వరకే తనిఖీ చేశానని, అక్కడ ఎలాంటి పేపర్ లీక్ కాలేదని, నకిరేకల్ విషయం తనకు తెలియదని చెప్పారు. కాగా, నకిరేకల్‌లోని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు విద్యా శాఖకు సిఫారసు చేసినట్లు సమాచారం.

తండ్రి మరణించిన బాధలోనూ..

ఏడాదంతా కష్టపడి చదివిన ఆ విద్యార్థినులకు ఎక్కడ లేని కష్టం వచ్చింది. పదో తరగతి పరీక్షల తొలి రోజే కన్న తండ్రిని పోగొట్టుకొన్నారు. పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి పరీక్షలు రాశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం తిలక్‌నగర్‌లో తండ్రిని కోల్పోయిన బాధలోనూ అక్కాచెల్లెళ్లు హర్షిత, ప్రియ శుక్రవారం పరీక్ష రాశారు. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో శ్రీలత, నారాయణపేటలో అంజమ్మ కూడా వారి తండ్రులను కోల్పోయిన బాధలోనూ పరీక్ష రాశారు. ఇక కూకట్‌పల్లిలోని ఓ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి ఫీజు కట్టలేదన్న కారణంతో హాల్‌టికెట్ ఇవ్వలేదు. అతని తండ్రి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించగా.. సీనియర్ సివిల్ జడ్జి డి.కిరణ్‌కుమార్ వెంటనే పాఠశాలకు ఫోన్ చేసి హాల్ టికెట్ ఇవ్వాలని ఆదేశించారు. మరోవైపు మంచిర్యాలలోని బాలుర పాఠశాలలో పదో తరగతి పరీక్ష తెలుగు పేపర్‌కు బదులు హిందీ ప్రశ్నపత్రాల కట్ట రావడంతో గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న కలెక్టర్ కుమార్ దీపక్ పరీక్ష కేంద్రానికి చేరుకొని, బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చారు. వారి సూచనలతో పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచిన పెట్టెల నుంచి తెలుగు ప్రశ్నపత్రాలు ఉన్న ట్రంకు పెట్టెను తీసుకొచ్చారు. దీంతో విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సమయం ఇచ్చారు. వారికి స్నాక్స్, తాగునీరు అందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 21/అక్షరం న్యూస్ - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం వేపలగడ్డ, సుజాతనగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ మరియు సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్యూలా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో
# ఇబ్బందుల్లేవ్

**హైదరాబాద్, మార్చి 21, (అక్షరం న్యూస్)**

పల్లెల్లో తాగునీటి సమస్యలంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, కొందరి రాజకీయ ప్రయోజనం కోసం కొన్ని మీడియా సంస్థలు తప్పుడు కథనాలతో అందరినీ అయోమయానికి గురిచేస్తున్నాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి అనసూయసీతక్క ఆరోపించారు. రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు ఉన్నాయని, గతంలో తాగునీరందని గ్రామాలకూ సరఫరా చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి పరిస్థితులపై శుక్రవారం మిషన్ భగీరథ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తాగునీటి సరఫరాపై రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తప్పుడు ప్రచారం చేస్తే తిప్పికొట్టాలని, నిజంగా ఇబ్బందులుంటే తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# తక్కువ వడ్డీకి రుణాలివ్వండి

నాబార్డుకు అనుసంధానం చేయడం ద్వారా రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి సహకరించాలని కోరారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను కూడా నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులు మార్చ్ 31 లోగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని చెప్పారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాబార్డు చైర్మన్ ముఖ్యమంత్రితో ప్రస్తావించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్త గురుకులాలపై స్పష్టత ఇవ్వాలి

ప్రస్తుతం ఉన్న గురుకులాలను అలాగే కొనసాగిస్తారా లేక యంగ్ ఇండియా సమీకృత గురుకులాల్లో విలీనం చేస్తారా అనే విషయంపై ఇంతవరకు స్పష్టత లేదన్నారు. కొత్తగా రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేస్తే ఇప్పటికే గత ప్రభుత్వ హయంలో లబ్ధిదారుడని, అనర్హుడిగా ప్రకటిస్తూ అప్లికేషన్ తిరస్కరణకు గురి అవుతోందంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. జాబ్ కేలండర్ మాదిరిగానే ఓవర్సీస్ కేలండర్‌ను విడుదల చేయాలన్నారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి.

దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు.

# ధనా ధన్ క్రికెట్‌కి సర్వం సిద్ధం !

క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ ఎట్టకేలకు ప్రారంభం కానుంది. ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22న ప్రారంభమై మే 25న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. పది జట్లు ట్రోఫీ కోసం పోటీపడతాయి.కాగా, ఈ సీజన్ తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) %-% రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య మార్చి 22న ఈడెన్ గార్డెన్స్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈసారి టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతోందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కోల్‌కతాలో ఆరెంట్ అలర్ట్ !

అయితే ఈ సీజన్‌లోని తొలి మ్యాచ్‌కు వాతావరణం ప్రధాన సమస్యగా మారింది. ఆర్సీబీ %-% డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్ భారీ వర్ష సూచనతో రద్దయ్యే అవకాశముంది. దక్షిణ బెంగాల్ ప్రాంతంలో గురువారం నుండి ఆదివారం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

ఐపీఎల్ మొదటి మ్యాచ్ జరగనున్న మార్చి 22న కోల్‌కతా నగరానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. ఆదివారం ఎల్లో అలర్ట్ జారీ ప్రకటించారు. కోల్‌కతాలో వర్ష సూచన నేపథ్యంలో, క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.అయితే, వర్షం తక్కువగా ఉంటే మ్యాచ్ తడిసిన మైదానంపై %ణూూ% (డక్‌వర్త్ లూయిస్) పద్ధతిలో పూర్తయ్యే అవకాశముంది. కానీ, వర్షపాతం ఎక్కువగా ఉంటే మ్యాచ్ పూర్తిగా రద్దవ్వొచ్చు. ఐపీఎల్ 18వ సీజన్ తొలి రోజు వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే, కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.

ఇది అంతకు ముందే తమ సీజన్‌ను విజయంతో ప్రారంభించాలని భావించిన జట్లకు నిరాశ కలిగించొచ్చు. ఐపీఎల్ మ్యాచ్‌ల కోసం ఎదురుచూసే అభిమానులు వాతావరణ సూచనలతో ఆందోళన చెందుతున్నారు.

## చెన్నై చేరుకున్న సీఎం రేవంత్ !!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమిళనాడు వెళ్లారు. హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెన్నై చేరుకున్నారు.కాగా, తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో రేపు చెన్నైలో డీలిమిటేషన్‌పై జరిగే అఖిలపక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పాల్గొంటారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి
### కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ !

ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో శనివారం కూడా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్.. వడగళ్ళ వానతో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు అందించాలన్నారు.రానున్న 48 గంటలలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు.ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. అకాల వర్షాల వలన ఏర్పడే నష్టాల అంచనాలను ఏప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు.

# చొప్పదండి లో వర్షానికి రోడ్లపై గుంతల్లా నిలిచిన వర్షపు నీళ్లు

-పోలీస్ స్టేషన్ మూల నుంచి బస్ స్టేషన్ వరకు గుంతలా నిలిచిన వర్షపు నీళ్లు
-సెంట్రల్ లైటింగ్ నిర్మాణం వలన కేవలం డివైడర్ లు నిర్మించి
-రోడ్డుకు రెండు దిక్కులా రోడ్డును వెడల్పు చేయకపోవడం
-రోడ్డుకు రెండు దిక్కుల డ్రైనేజి నుంచి పాత రోడ్డు చివరి వరకు రోడ్డును సమాంతరంగా చదును చేయకపోవటం
-వలననే రోడ్డుపై గుంతల్లా నిలుస్తున్న వర్షపు నీళ్లు





చొప్పదండి/ కరీంనగర్,మార్చి 21 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం లో శుక్రవారం రోజున సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లపై వర్షపు నీళ్లు నిలిచిపోయి చొప్పదండి పట్టణ ప్రజలకి ఇబ్బందిగా మారింది.మరీ ముఖ్యంగా చొప్పదండి ప్రధాన రహదారిలో పోలీసు స్టేషన్ మూల నుంచి బస్ స్టేషన్ వరకు ఎడమ వైపున ప్రధాన రహదారి వెంబడి వర్షపు నీళ్లు నిలిచి ప్రజలకు ఇబ్బంది అయింది. చొప్పదండి పట్టణం లో ప్రతీ శుక్రవారం జరిగే కూరగాయల మార్కెట్ వారసంత ఈయొక్క ప్రధాన రహదారి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉండటం వలన, శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా వర్షం పడటం వలన ప్రధాన రహదారి%జుఖుఅ% వర్షపు నీళ్లు ఎక్కువగా నిలిచాయి. దీనివలన శుక్రవారం వారసంతకీ వచ్చే ప్రజలు, సాదారణ ప్రజలు నడుచుకుంటూ వెళ్లేందుకు వీలు లేకుండా ప్రధాన రహదారిపై ఎక్కువగా నీళ్లు నిలిచి ఉండటం వలన ప్రజలకి ఇబ్బందిగా రోడ్డు పై వర్షపు నీళ్లు తయారు అయినాయి.మరి ముఖ్యంగా గత రెండు సంవత్సరాల నుంచి చొప్పదండి పట్టణంలో మొదలుపెట్టిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులలో డివైడర్ నిర్మించి, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వలన,అదే విధంగా సెంట్రల్ లైటింగ్ లో భాగంగా రెండు దిక్కుల రోడ్డు చివరలో నిర్మించిన డ్రైనేజీ నుంచి పాత రోడ్డు చివరి వరకు రోడ్డును సమంతరంగా చదను చేయకపోవడం వలన ఈ యొక్క వర్షం నీళ్లు గుంతలాగా నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా తయారయింది. ఇప్పటికైనా మున్సిపాలిటీ యంత్రాంగం,అదే విధంగా సెంటర్ లైటింగ్ నిర్మాణ కాంట్రాక్టర్ సెంటర్ లైటింగ్ ని త్వరగా పూర్తి చేయాలని చొప్పదండి పట్టణవాసులు కోరుతున్నారు. ఒకవేళ సెంట్రల్ లైటింగ్ ని పూర్తి చేయకపోతే కనీసం పాత రోడ్డు చివర నుంచి రోడ్డుకు రెండు దిక్కుల డ్రైనేజీ వరకు రోడ్డును సమాంతరంగా చదను చేయాలని అదే విధంగా తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను, రోడ్డు చిన్నగా కావడం వలన జరుగుతున్న రోడ్డు ప్రమాదంలను నివారించాలని చొప్పదండి ప్రజలు కోరుతున్నారు.

# తొలి రోజు పది పరీక్షలు ప్రశాంతం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 21/అక్షరం న్యూస్ -
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా తొలిరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల మరియు పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే తరగతులను, సీసీ కెమెరాలు అమరిక, పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు మరియు విద్యార్థులు కూర్చుని పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బెంచీలను గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడలు సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిత్తు కాగితాలు లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిబంధన ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయని, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99% హాజరు నమోదు అయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని, తొలి రోజు విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాశారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఒత్తిడికి గురు కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్సింగ్ వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 21/అక్షరం న్యూస్
కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న సదుపాయాల, వసతి గృహంలో ఉంటున్న వారి సంఖ్య గురించి హాస్టల్ వార్డెన్ మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్, త్రాగునీటి సౌకర్యం తదితర అన్ని సదుపాయాల్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 140 మంది విద్యార్థులు కు కలిపి ఒకటే పెద్ద హాలు లో ఉండటం గమనించిన ఆయన గదులుగా పార్టీషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని హాల్లో ఎండ వేడి అధికంగా ఉండటం గమనించిన కలెక్టర్ ధర్మకోల్ తో సీలింగ్ ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని గదులలో కూలర్లు రేపటిలోగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు త్రాగునీటి కొరకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించిన కలెక్టర్ ఎత్తు తక్కువగా ఉండటానికి గమనించి, విద్యార్థినిల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడ పైన అదనంగా షీట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో విద్యార్థులు భద్రతకు గాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినిలు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,శుద్ధ జలం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందినిఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వసతి గృహం వార్డెన్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి...

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

### జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 21 (అక్షరంన్యూస్)
అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 2024-25 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగి%శీ%దని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 2024-25 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్,ఎస్బిఐ ఆర్ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టిజిఎం ఆర్ఎం విజయ్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.






# ఇఫ్తార్ విందు ఏర్పాట్ల వేళ తీవ్ర విషాదం.

### జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.
### తండ్రి -కొడుకులను బల్లి తీసుకున్న లారీ.





శంకరపట్నం/కరీంనగర్/మార్చి 21/అక్షరం న్యూస్...
కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తండ్రి,కుమారులు అక్కడికక్కడే మృతి చెందారు.శంకరపట్నం మండలం మక్త ఎస్.కె అజీమ్, కుమారుడు అబ్దుల్ రెహమాన్ కేశవపట్నం ఇఫ్తార్ విందుకు హాజరై మక్త కు వెళ్తున్నారు. మార్గమధ్యంలో కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కరీంనగర్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టి, మెట్పల్లి మందాటి శ్రీనివాస్ రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి, కుమారులు అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు 108 కి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఈఎంటి సతీష్ రెడ్డి పైలట్ గోపికృష్ణ క్షేత్ర గాత్రలని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ శ్రీనివాస్ జి,హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై కొత్తపెల్లి రవి సంఘటన స్థలాన్ని పరిశీలించి లారీని, లారీ డ్రైవర్ ని కేశవపట్నం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# కరెంటు మోటార్లను రికవరీ చేసిన పోలీసులు

### -ముగ్గురు నిందితులు అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు.



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 21/అక్షరం న్యూస్..
శంకరపట్నం మండలంలో ఇటీవల వరుస దొంగతనాలతో దొంగలు రెచ్చిపోతున్నారు.పంట పొలాలకు నీరు అందించే మోటర్లలను దొంగతనం చేయడంతో బాధిత రైతులు కేశవపట్నం పిఎస్ లో ఫిర్యాదు చేశారు.హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాలతో కేసును చేదించడమే లక్ష్యంగా పోలీసులు వ్యవహరించి దొంగలను పట్టుకుని కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎసిపి శ్రీనివాస్ జీ తెలిపారు.కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ నిందితులు ఎండి అఫ్రోజ్,బిజిలి శ్రీను,కంపెల్లి అనిల్ నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.నిందితుల నుండి 5 హెచ్.పి.మోటర్లు 4, 3 హెచ్.పి. మోటర్లు 2,ఒక మోటార్ సైకిల్ ను రికవరీ చేసినట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.ఎండి అఫ్రోజ్ ,బిజిలి శ్రీను,కంపెల్లి అనిల్ ముగ్గురు మిత్రులు జల్సాలకు అలవాటపడి దొంగిలించి సొమ్ముతో జల్సాలు చేసేవారన్నారు.చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంతో సీఐ,ఎస్ఐ,పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో రూలర్ సీఐ పులి వెంకట్, ఎస్సై రవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 15లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

### చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మీ

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 21 (అక్షరంన్యూస్)
ఏప్రిల్ 15లోగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2024, డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగములో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2025, ఏప్రిల్ 15 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, హన్మకొండ కార్యాలయంలో సమర్పించాలని, తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, 2025 మే 30 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని మగ్గంపై తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/మార్చి 22 (అక్షరంన్యూస్)
బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు జరిగాయి..ఖమ్మం జిల్లా నూతన భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో మొదటిసారిగా విచ్చేసిన తల్లాడ లో ఆయనకు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నివాసంలో బిజెపి జాతీయ నాయకుడు, తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆ వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..బిజెపి సామాజిక సేవకు అంకితమైన పార్టీ సేవా కార్యక్రమాలు ప్రజలు హృదయాల్లో పార్టీకి స్థానాన్ని కల్పిస్తాయని పొంగులేటి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు ఎలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.అదేవిధంగా: బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పార్టీ బలోపేతానికి ఐక్యత గా సైనికులు లాగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు జిల్లా అధ్యక్షుని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి, ఉదయగిరి రామారావు, మల్లేడు వెంకటయ్య, రాయల రమేష్, పులి వెంకటేశ్వర్లు, గొలమందుల నరేష్, వేమారెడ్డి సాయి చందు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, చల్లా రాము, అశోక్ బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ప్రత్యేక పూజలు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 22 (అక్షరంన్యూస్)**

జాతీయ నాయకులు నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ భాజాపా తెలంగాణ రాష్ట్ర కోరు కమిటీ సభ్యులు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో వెలసినటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షులు
నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొని జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.
కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపుడి రవీంద్ర ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు గత ఐదు దశాబ్దాల కాలం నుండి భారత రాజకీయ ముఖచిత్రంలో తనదైన ముద్రవేశారని అన్నారు సత్తుపల్లి నియోజకవర్గం లోని కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జన్మించిన నేత అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో రాజకీయ ప్రసిద్ధి నోందారని వారి సేవా తత్పరతను రాజకీయ చతురతకు స్పందించి భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా భాజపాలోకి ఆహ్వానించి తమ కార్యవర్గంలో చేర్పించుకొని దేశ సేవ కోసం వదిలిన రామబాణమే మన పొంగులేటి ని అన్నారు వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎనలేని ప్రాసత్యాన్ని పొందుతుందన్నారు వారి ఆధ్వర్యంలో జరిగిన గత పార్లమెంటు ఎన్నికలలో పార్లమెంటులో లక్ష ఇరవై వేలకు ఓట్లు పైగా వచ్చినవి అన్నారు జిల్లాలో భాజాపా దినదినాభివృద్ధి చెందటం వారి ఘనతే అన్నారు వారి సారధ్యంలో ఖమ్మంలో మేమంతా భాజపాలో పనిచేస్తున్నందుకు మేం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు కాబోయే కాలంలో తెలంగాణ గడ్డపై కాషాయం రెపరెపలాడించే భాగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలను గెలిపించే దిశలో ఈ పొంగులేటి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలకు నాయకులకు నిత్యం వెన్నంటే వెన్నంటే ఉండే మహా నేతాని అలాంటి మహా నేత యొక్క పుట్టినరోజులు
ఇంకా మరెన్నో చేసు కోవాలని వారికి ఆయురారోగ్యాలు అష్టైశర్యాలు కల్పించాలని ఈరోజు ఈ దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రార్థించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాధె కృష్ణారావు తమ్మిశెట్టి కృష్ణ చల్ల నరేష్ పెరిక కిరణ్ సమ్మెట రాంబాబుఎల్లంకి సుధాకర్ రుద్ర గాని మాధవ్ దుద్దుకూరు కార్తీక్ రేఖ సత్యనారాయణ యాదవ్ నల్లమోతు నాని తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీల సమస్యతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం...



## మానవత్వం చాటుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్)బృందం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 21 (అక్షరంన్యూస్)**

గత కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధి సమస్యతో బాధ పడుతున్న ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పేరబోయిన తిరుపతి రావు
కు టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్)యూనియన్ అండగా నిలిచి మానవత్వం చాటుకుంది. జర్నలిస్టు అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న
టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్) జర్నలిస్టులబృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి నగర్ లో నివసిస్తున్న తిరుపతి రావు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం జర్నలిస్టు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆరోగ్య పరంగా ఎలాంటి
సమస్య వచ్చిన యూనియన్ దృష్టికి తీసుకురావాలని,తక్షణమే పరిష్కరించి అండగా నిలుస్తామని జర్నలిస్టు కుటుంబానికి భరోసా కల్పించారు. అంతే కాకుండా తిరుపతి రావుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితున్ని పరామర్శించిన వారిలో
టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వనం నాగయ్య, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ఆర్ టివి శేఖర్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, వెంకటకృష్ణ, ఆంథోటీ శ్రీనివాస్,హరీష్, పాశం వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన పానకాలరావు, బాబు, వెంకటేశ్వర రెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, అక్షర విక్షణం రమేష్, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

**ఫోన్ లో పరామర్శించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ....**

జర్నలిస్టు తిరుపతి రావు అనారోగ్య పరిస్థితిని జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే
స్పందించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడెమీ చైర్మన్, టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు శుక్రవారం తిరుపతి రావు కు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని జర్నలిస్టుకు సూచించారు.
ఆరోగ్య సమస్య తీవ్రతరమైన,హాస్పిటల్ వైద్యం విషయం లో ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.


# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు













## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 21/అక్షరం న్యూస్ -**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలోని ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ కు కురాన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, ఏపీ ఆర్వో అజ్గర్ హుస్సేన్ మరియు అన్ని శాఖల ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# టి యుసిఐ. అనుబంధ సంఘం రాష్ట్ర మూడో మహాసభను జయప్రదం చేయండి..

## పినపాక గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 22 (అక్షరంన్యూస్)**

టి యుసిఐ. అనుబంధ సంఘం రాష్ట్ర మూడో మహాసభను జయప్రదం చేయండి. తల్లాడ మండలం పినపాక గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు దేశంలోనూ రాష్ట్రంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి లేక గ్రామాల నుండి పట్నాలకు నగరాలకు వలస పోతున్నారు. ఈ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ మార్చి 25న మహబూబ్నగర్
జిల్లా కేంద్రంలో భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలు జయప్రదం చేయాలని. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ఎక్కువ జనాలని ఉపాధినిచ్చే రంగం భవన నిర్మాణ కార్మిక సంఘం దేశంలో 25కోట్లకు పైగా రాష్ట్రంలో 30 లక్షల పైగా కార్మికులు పనిచేస్తున్నారని. 1996లో ఒక చట్టం చేసి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు 2009లో చేయటం జరిగింది అనేక కార్మిక ఉద్యమ పోరాటాలు ఫలితంగా వచ్చిన సంక్షేమ బోర్డు ద్వారా. సహజ మరణానికి లక్ష 30000 రూపాయలు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల 30000 ప్రసుతికి 30 వేల రూపాయలు పెళ్ళి కానుక 30000 ఇస్తున్నారు గత 15 సంవత్సరాల క్రితం నిర్ణయించినటువంటి రేట్లు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది నేటి పరిస్థితుల్లో ప్రమాదంలో చనిపోయిన కార్మికుడికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి
ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని. రాష్ట్రంలో వామపక్ష కార్మిక సంఘాలతోని జాయింట్ యాక్షన్ గా ఏర్పడి కార్మికుల కోసం సంక్షేమం కోసం రాజీ లేని పోరాటాలు చేయాలని టియుసిఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భావన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు
మార్చి 25న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోజరిగే మహాసభలో కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మల్లయ్య వెంకటేశ్వర్లు యోహాన్ రఫీ మహమ్మద్ మోదిన్ సాహెబ్
ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ అమరవీర జవాన్లకు నివాళులు

## కమాండెంట్ దీపక్ శ్రీవాత్సవ

**భద్రాచలం మార్చి 21 (అక్షరం న్యూస్)**

సిఆర్పిఎఫ్ 86వ స్థాపనా దినోత్సవం సందర్భంగా సుక్మా జిల్లా కిస్టారం క్యాంపులో 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ అమరవీరులకు నివాళులర్పించి స్థాపనా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల అణచివేతలో సిఆర్పిఎఫ్ జవాన్లు సాధించిన విజయాలను వివరించారు. క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బోజనాలు ఏర్పాటు చేశారు. డబ్బమార్కా, పొటకపల్లి, గ్రామాల ఆదివాసీలకు సైకిళ్లు, క్రీడాసామగ్రి, ఎల్ఈడి టీవీలు, వ్యవసాయ పనిముట్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.



## యాదవ శంఖారావ సదస్సు

### విజయవంతం కోసం సన్నాహాక సమావేశం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 21:**
జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరుగనున్న యాదవ శంఖారావ సదస్సు విజయవంతం కోసం మండలంలోని కోమల్ల గ్రామంలో యాదవ హక్కుల పోరాట సమితి సభ్యులు శుక్రువారం సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండల ఇన్చార్జీ. నర్మెట మండల యాదవ హక్కుల పోరాట - సమితి అద్యక్షుడు చెవుల రాజు మాట్లాడుతూ యాదవ శంఖారావ సదస్సుకు యాదవులు అదిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఏరియాలో బేకరీలు స్వీట్ షాపులు తనిఖీ చేసిన నగరపాలక అధికారులు.. 20000 జరిమానా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు, స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ 20,000/- జరిమానాగా వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించినా , నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ' పది' పరీక్షలు ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -21(అక్షరం న్యూస్ )**
పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ముస్తాబాద్ మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్‌కు 534 మందికి గాను 533 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి నిమ్మ రాజి రెడ్డి తెలిపారు.ఆయా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ పరీక్ష కేంద్రాలన్ని తనిఖీ చేశారు. ఎస్ఐ గణేష్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఎంఈవో పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

## అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం



**పెద్దపల్లి టౌన్ మార్చి 21 అక్షరం న్యూస్**
ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు బొంకూరి సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు ఎప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు కావేటి రాజగోపాల్ మంద భాస్కర్ యాదవ్ గద్దల వినయ్ కుమార్ బొడ్డుపల్లి రామ్మూర్తి కల్లెపల్లి రవి కొండ సుధాకర్ సయ్యద్ జమీల్ నరసింహ బొడ్డుపల్లి రమేష్ సందీపం సుదర్శన్ తబ్రెజ్ తాళ్ళపెల్లి అంజయ్య అరేపల్లి మానస్ కుమార్ చంద్రగిరి ఉదయ్ మాచర్ల రమేష్ బొంకూరి హెవన్ కుమార్ కళ్ళేపల్లి విజయ్ కల్లెపల్లి సతీశ్ అలువాల రాజేందర్ వడ్లూరి నాగరాజు పెండ్యాల సురేందర్ తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నీళ్ల బాధ నుండి విముక్తి కల్పించండి!

### కాలనీవాసుల ఆందోళన

**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 21(అక్షరం న్యూస్ )**
నీటి ఎద్దడి నివారణలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని 19 వ వార్డ్ లో ఈ నెల 19వ తేదీన కాంగ్రెస్ నాయకులు అట్టహాసంగా కొత్త బోరు మోటర్ ను ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం కొద్దిపాటి సమయానికే ఆ బోరు బావిలో నీరు లేనందున ఆ బోరు మోటర్ ను అదే వార్డులోని వేరే ప్రాంతంలో అమర్చారు. కానీ అక్కడ నివసిస్తున్న కాలనీ వాసులు మాత్రం ఎండాకాలంలో నీళ్ల బాధ తప్పిందన్న మాకు ఆశ నిరాశగానే మిగిల్చిందన్నారు. ఇప్పటికైనా మంత్రి మా కాలనీలవాసుల బాధను అర్థం చేసుకొని కొత్త బోరును వేపించి, మినీ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని మళ్ళీ మా వార్డులో నీళ్లకు ఇబ్బంది కలగకుండా చేయాలని మంత్రిని కోరారు.





# అలుగునూర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నాయకుల నిరసన



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 21 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లిపై, కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అసభ్య వ్యాఖ్యలపై మండిపడుతూ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో శుక్రవారం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు అట్లా అనీల్, ఉపాధ్యక్షురాలు ముంజ స్వాతి-శ్రీకాంత్ గౌడ్,మానకొండూర్ మండల అధ్యక్షుడు కోంద్ర సురేష్ మాట్లాడుతూ.......
అవినీతికి కేరాఫ్ అడ్రస్ అయినా రసమయి బాలకిషన్ ఏడాది పాటుగా ఫామ్ హౌస్ కే అంకితమైందే కాక సమావేశాలు పెట్టి ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.రసమయి ఎమ్మెల్యేగా చేసిన అవినీతి, కుంభకోణాలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని కెనాల్ కాలువ ద్వారా నీళ్లను ఫామ్ హౌస్ కి మళ్ళించేందుకు రైతుల భూములను కబ్జా చేసిన చరిత్ర రసమయిదని ఆరోపిస్తూ పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేషిండో చూపాలన్నారు.
కెసిఆర్ కుటుంబ పాలనకు లాభం చేకూర్చేందుకే నియోజకవర్గంలో గల ప్రాజెక్ట్ లలోని నీళ్లు,నిధులు సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు మళ్ళించాడని రసమయి అసమర్థ పాలనకు విసుగెత్తి ప్రజలు చెప్పుతో కొట్టకుండానే ఓటుతో బుద్ధి చెప్పినా మాజీ ఎమ్మెల్యేగా సమావేశాల్లో ఎలా మాట్లాడాలన్న ఇంగిత జ్ఞానం రసమయికి ఉండాలని మండిపడ్డారు.పార్టీ మారినోళ్ళు అప్పుడు నాది పట్టుకున్నరన్నవ్ కదా ఇప్పుడు నీ ఎంబడి ఉన్నోళ్లకు సోయి రావడం లేదా అంటూ విమర్శించారు.ఎల్ఓసీలపై అవగాహన లేకపోతే పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని అంతేగాని కేసిఆర్ ను అనుసరిస్తూ ఫాం హౌస్ కే అంకితమైన రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లిని విమర్శించే నైతికత లేదని కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని లేదంటే నియోజకవర్గం నుండి తరిమి తరిమి కొడతామని రసమయిని యువజన కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఆయా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేపు అజయ్, కర్ర మణికంఠ, కర్రవుల సందీప్, రాపోలు నవీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి నాయకులు,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి

**-జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి.**
**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 21(అక్షరం న్యూస్ )**



స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురదల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం స్థల వివాదం విషయంలో కొందరు వ్యక్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఈ మేరకు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 265 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సంబంధించిందని, 264 సర్వే నెంబర్ లో గల 4 ఎకరాల 8 గుంటల భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిందని ఆయన తెలిపారు. కాగితాల ప్రకారం ఎల్లమ్మ టెంపుల్ ఉన్న నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి కంటే ఒక ఇంచు భూమి ఎక్కువగా ఉన్న సదరు వ్యక్తులు ఆ భూమిని తీసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వే నెంబర్లు లేని రోజుల్లోనే 12వ శతాబ్దంలో రాణి రుద్రమదేవి హుస్నాబాద్ లో ఎల్లమ్మ టెంపుల్ నిర్మించారని వెల్లడించారు. భూమి వివాద విషయంలో కోర్టుకు వెళ్లిన వ్యక్తులు కోర్టు తీర్పు వచ్చేదాకా ఆగకుండా మీడియాలో అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 756 సంవత్సరాల చరిత్ర గల ఎల్లమ్మ దేవాలయానికి ఎవరు భూమి దానం చేయలేదని, భూ పహానిలో ముగ్గురి పేర్లు ఉండటంతో 2005 వ సంవత్సరంలో అప్పటి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆ ముగ్గురు వ్యక్తుల నుండి దాన పత్రాలు రాయించుకోని భూమిని పూర్తిగా దేవాలయం పేరు మీద చేయడం జరిగిందన్నారు. భూ వివాద విషయంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురదల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని సూచించారు. రికార్డుల ప్రకారం ఎల్లమ్మ గుడికి ఉండాల్సిన 4 ఎకరాల నాలుగు గంటల భూమి కంటే ఒక ఇంచు కూడా ఎక్కువ భూమి తీసుకోవడం లేదని, ఈ విషయాన్ని మీడియా మిత్రులు, మేధావులు, ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ పూదరి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్ , పచ్చిమట్ల నరేష్ గౌడ్,బొమ్మగాని సదిగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసుల దాడులు

**100 లీ. బెల్లం పానకం ధ్వంసం 15 లీటర్ల సారా స్వాధీనం ఒక వాహనం సీజ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలంలో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ దాడులు నిర్వహించారు. మొర్రపూర్ సేవాలాల్ తండాలోని గుడుంబా స్థావరాలు పై దాడులు చేయగా 100 లీ. బెల్లం పానకం ధ్వంసం చేసి, పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసామని సీఐ తెలిపారు. అలాగే ముస్తాబాద్ మండల కేంద్రంలో ఓ కిరాణా షాపులో తనిఖీ చేయగా బెల్లం లభించడంతో అట్టి బెల్లం ముద్దలను సీచేసి అతనిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు. ఇదే క్రమంలో ముస్తాబాద్ గ్రామంలో పల్లపు లలిత అనే మహిళ సార విక్రయిస్తూ పట్టుబడింది. ఆమె వద్ద ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని అన్నారు. ఎవరైనా సరే సారా తయారుచేసిన విక్రయించిన రవాణా చేసిన మాకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ రాజేందర్, రాజు, కిషోర్ కుమార్, కృష్ణ గౌడ్ లలిత లు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ అయిలయ్యకు ఘన నివాళులు




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 21:**
మండలంలోని శ్రీమన్నారయణపురం మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్లూరి అయిలయ్య (76) మృత దేహంపై జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు పలువురు కాంగ్రెస్. నాయకులు శుక్రవారం మూడు రంగుల కాంగ్రెస్ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్. గాదె మహేందర్ రెడ్డి, గొల్లూరి బిక్షపతి, సుదర్శన్, సత్తయ్య, శేఖర్ బాబ . యాదగిరి, ప్రభాకర్, మల్లయ్య, వీరస్వామి, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కురసిన వాన చల్ల బడ్డ వాతావరణం

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్)**





నైరుతి మధ్యప్రదేశ్ ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం నుంచి ఒక ద్రోణి ఛత్తీసగఢ్ మీదుగా ఉత్తర ఒడిశా వరకు సగటు సముద్రమట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన నేపథ్యంలో
ముస్తాబాద్ మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం దాదాపు 20 నిమిషాల పాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో ఎండ వేడిమికి గురైన ప్రజలు సాయంకాల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.
వాతావరణం చల్లబడటం తో పాటు దాదాపు సాయంత్రం, రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది.
ఆయా గ్రామ పంచాయతీ వార్డు లలో మురికి నీరు రహదారిపై పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడి కాయలు నేలరాలా యి. గడిచిన 24గంటల్లో ముస్తాబాద్ 35.9డిగ్రీ లు నమోదు అయింది..సుడిగాలి బీభత్సం సృష్టించింది అక్కడక్కడా. రోడ్డు వెంట ఉన్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అంతరాయం కలిగించాయి

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

## బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి-22(అక్షరం న్యూస్ )**

ఈనెల 23 న బీఆర్ఎస్ కరీంనగర్ లో నిర్వహించే బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం ముస్తాబాద్ పట్టణంలోని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తోట ఆగయ్య హాజరై మాట్లాడారు. పార్టీ ఏ పిలుపునిచ్చిన ముస్తాబాద్ కార్యకర్తలు ముందుంటారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎలా కొట్లాడామో అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న పాలనపై రైతుల కోసం ప్రజల పక్షాన నిలబడి ముందు ఉందమని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎలా కొట్లాడామో అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న పాలనపై రైతుల కోసం ప్రజల పక్షాన నిలబడి ముందుకు పోదమన్నారు అన్నారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు . ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, కేటీఆర్ రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాళ్ల రాజు కంచం నర్సింలు, జాహింగిర్, కోడె శ్రీనివాస్,పల్లె సత్యం, శేఖర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్)**

మత్స్యకారుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపు లేకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి మత్స్యకారుల రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ముస్తాబాద్ మండల పరిధిలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాడిచర్ల దేవయ్య ను ముస్తాబాద్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముందస్తు అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడం బాధాకరమన్నారు. మత్స్యకారులను ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని ఆయన పేర్కొన్నారు.ముదిరాజులను బిసి'డి' నుండి ఏ కు చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు సీఎం మత్స్య యోజనలో కేంద్రం ఇస్తున్నట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇచ్చి మత్స్యకారుల ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ముదిరాజులను విస్మరిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆర్.బి.ఎస్.కే లు వేసవి కాలంలో అంగన్వాడి కేంద్రాలలో పర్యటించాలి
## ఏప్రిల్ నెలలో బీ.పి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానం మార్పు పై అవగాహన కల్పన
## టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు -వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -21 అక్షరం న్యూస్**

జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, క్షయ శిబిరం, ఎన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు.

రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యువ వికాసం పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్



**పెద్దపల్లి టౌన్ మార్చి 21 అక్షరం న్యూస్**

యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు పథకం అమలు పట్ల పెద్దపల్లి అయ్యప్ప కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్ మండల అధ్యక్షులు జడల రాజు మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్ మండల ఉపాధ్యక్షులు రాకేష్ మహేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు.. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## - ప్రారంభించిన కేకే




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -21(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్జిమండల కేంద్రం లో ఆటో యూనియన్ జై హనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలనుండి చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ఆటో యూనియన్ సభ్యులతో కలసి ప్రారంభించారు: ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవయే మాధవ సేవ అని భావించి గత కొన్నేళ్లుగా ఆటో యూనియన్ యాజమాన్యం చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. బస్టాండ్ సమీపంలో ఉన్న చలివేంద్రం వల్ల ప్రయాణీకులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం చేపట్టడం మహోన్నతమైన విషయమని కొనియాడారు.ఇలాంటి సేవాకార్యక్రమాలను మరిన్ని చేయడానికి యువత ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, కేకే వ్యవస్థాపక అధ్యక్షులు అరుట్ల మహేష్ కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొమురయ్య, కరెడ్ల కొండల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ తాళ్ల విజయ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిడిదొడ్డి భాను, పోతారం నవీన్ గౌడ్, వంశీ గౌడ్, మహేందర్, మహేష్ దాప నవీన్ కుమార్ కార్యకర్తలు నాయకులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-21 అక్షరం న్యూస్**

మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ లికోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లి నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.యూ.పి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్.ఆర్.యూ.పి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి వారసంత అంగడి వేలం పాట వాయిదా.

## -ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు..



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 17(అక్షరం న్యూస్ )**

మరోసారి వారసంత అంగడి వేలం పాట వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ వారసంత అంగడి వేలం పాటను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.వారసంత అంగడి వేలం పాటలో 11 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. సర్కారు వారి పాటగా కోటి 26 లక్షల 27 వేల 300 రూపాయల నుంచి పాటను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించారు. వేలం పాటను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్లు ఎవరు కూడ పాటను పాడేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో మరోసారి వారసంతా అంగడి వేలం పాట వాయిదా పడింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వారసంత అంగడి వేలం పాటలో 11 మంది కాంట్రాక్టర్లుకు ఆసక్తి చూపలేదని, మరోసారి ఈ విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లి వేలంపాటను పత్రిక ప్రకటన ద్వారా మరియు కరపత్రం ద్వారా తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు.

# సర్వీస్ రోడ్డుపై లైట్లు వెలుగక పోవడాన్ని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరంన్యూస్)మార్చి 21:**

రఘునాథపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే-163 సర్వీస్ రోడ్డుకు ఇరువైపుల గత కొద్ది రోజుల నుండి హై-మాక్స్ లైట్లు వెలుగక పోవడంతో రాత్రి పూట ప్రయాణీలు, ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు కడారి రవి. కొయ్యడ ప్రభాకర్, పేర్నె రవి, కడారి మహేందర్ తదితరులు శుక్రవారం ఎన్ హెచ్ కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కాంట్రాక్టర్ లైట్లు వెలుగించేందుకు మరమ్మతు పనులను చేపట్టారు.



# రాముల వారికి గోటి తలంబ్రాలు..

## - ఒడ్లు ఒలిచిన శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు
## నేడు భద్రాచలం సీతారామాలయంలో అప్పగింత

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెళ్ళిళ్లలో వాడే తలంబ్రాల కోసం సాధారణంగా మామూలు బియ్యాన్ని ఎవరైనా వాడతారు. అదే సీతారాముల కళ్యాణమైతే ఆ తలంబ్రాలకు విశిష్టత, సాంప్రదాయపు సొబగులు అద్దాలి కదా%ొ% అందుకే సాక్షాత్తూ కృతయుగంలో సీతారాముల వారి కళ్యాణం కోసం తలంబ్రాలు ఎలా సిద్ధం చేశారో... ఇంచుమించు అదే భక్తిభావనతో, అకుంఠిత దీక్షతో తలంబ్రాలు తయారు చేసి భద్రాచలంలోని శ్రీరాముల వారి ఆలయానికి భక్తులు పంపించడం గత కొన్ని శతాబ్దాలుగా ఓ ఉద్యమంలా నిర్వహిస్తున్నారు భక్తులు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని శ్రీ సీతారామ సేవా సమితి నుంచి కూడా ప్రతి ఏడాది పెద్ద ఎత్తున తలంబ్రాలు తయారుచేసి పంపిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఒక మహా క్రతువులా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6న శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ కళ్యాణోత్సవాలకు సాంప్రదాయబద్ధంగా శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించి రామభక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే గోటితో కోటి తలంబ్రాలను ఒలిచే కార్యక్రమాలకు శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీలో శ్రీకారం చుట్టారు.

లితలంబ్రాలు చేయడంలో ప్రత్యేకత... – తలంబ్రాలు తయారు చేయడమంటే ఒడ్లు తెచ్చి రైస్‌మిల్లులో వేసి బియ్యం వేరు చేయడం కాదు సుమా. ఇలా చేస్తే ఇక భక్తులకు కలిగే మహాభాగ్యం ఏముంటుంది. అందుకే కృతయుగంలో ఏ విధంగా ఒడ్లను గోటితో వలిచి బియ్యాన్ని వేరు చేస్తారో.. సరిగ్గా అలాగే గోటితో వలవాలి. అన్నీ ఒకే చోట నుంచి కాకుండా ఈ మహద్భాగ్యంలో వీలయిన ఎక్కువ ప్రాంతాల నుంచి తయారుచేసేలా చూసుకుంటారు. అందులో భాగంగానే భద్రాద్రి రామయ్య కళ్యాణానికి గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి రామభక్తులు తమ వంతు ఉడతా భక్తిగా కోటి తలంబ్రాలను గోటితో వలిచి సిద్ధం చేస్తున్నారు.

వడ్లు తెప్పిస్తున్న భూపాలపల్లి తిరుపతి, తిరుపతమ్మ... – బద్రచలం శ్రీ సీతారాముల కళ్యాణం కోసం తలంబ్రాల వడ్లు భూపలపల్లికి చెందిన రామదాసు తిరుపతి–తిరుపతమ్మ దంపతులు స్వహస్తాలతో పండించి, ఆ వడ్లను భద్రాచలం శ్రీరాములోరి సన్నిధిలో పూజ చేసిన అనంతరం ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులకు పంపించారు. ఈ వడ్లు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు ఒలిచి, తలంబ్రాలుగా చేస్తున్నారు. శనివారం భూపాలపల్లి రామదాసు తిరుపతి అద్వర్యంలో భద్రాచలం ఆలయం ఈవోకు అప్పగించనున్నట్లు చంద్రకళ తెలిపారు. ఈ అదృష్ట భాగ్యం కలిగించిన రామదాసు తిరుపతికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండు రమాదేవి, జనగాం రాజేశ్వరీ, ఆలయ కమిటీ చెప్యాల సత్యానారయణరావు, పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో మతతత్వశక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల**
**పెద్దపల్లి టౌన్ మార్చి 21 అక్షరం న్యూస్**




స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఫ్ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఫ్ జిల్లా అధ్యక కార్యదర్శి ఆరెపల్లి మానస్ మార్కపురి సూర్య మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని అతని జీవితం ఎంతోమంది యువకులకు ఆదర్శమని వారన్నారు 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా పార్లమెంట్ పై బాంబు వేసి తన స్వతంత్ర కాంక్షను తెలియజేసిన ధీరుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ అని అంతేకాకుండా స్వతంత్ర సంగ్రామంలో లాలా లజపతిరాయ్ గాంధీజీలు చేసే ఉద్యమానికి ఆకర్షితుడైన భగత్ సింగ్ విద్యార్థి దశనుండే స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనడంతో పాటు బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన ధీరుడు భగత్ సింగ్ అని అన్నారు 1931 మార్చ్ 24 న భగత్ సింగ్ తో పాటు రాజ్ గురూ సుఖ్ దేవ్ లను ఉరితీయాలని నిర్ణయించినప్పటికీ అప్పటి చట్టాలకు వ్యతిరేకంగా 23న రాత్రి ఆ ముగ్గురిని ఉరితీసి ముక్కలుగా నరికి సట్లైజ్ నదిలో కలపడం జరిగిందని దాన్ని నిరసిస్తూ ఆనాడే వేలాది మంది ప్రజలు ఆ రాత్రంతా కాగడాలతో జైలు పరిసరాలను ముట్టడించారని వారు తెలిపారు బ్రిటిష్ పాలకుల క్షమాభిక్షను తన అరికాలితో తన్ని ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ను పక్కనబెట్టి బ్రిటిష్ పాలకుల క్షమాభిక్ష పై బయటికి వచ్చి వారి అడుగులకు మడుగులొత్తిన సావర్కర్ జీవిత చరిత్రను ఈరోజు పాఠ్యపుస్తకాలో చేర్చడం దుర్మార్గ చర్యని అన్నారు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని అలాగే భగత్ సింగ్ ను స్వాతంత్ర సమరయోధుడుగా గుర్తించి ఆయన జయంతి వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు దేశంలో ఉన్న విద్యార్థి యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మత చాందసవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మాచర్ల అంజి తాళ్లపల్లి సురేందర్ చంద్రగిరి ఉదయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పణ - సిపిఎం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం**
సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరఫున ఇందిమ్మ కాలనీలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని, గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని, పక్కా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం రామగుండం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి ఎం రామాచారి, ఏరియా కమిటీ కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, పి నాగలక్ష్మి, ఇందిరమ్మ కాలనీ పార్టీ శాఖ కార్యదర్శి ముత్తునూరి సంపత్, నాయకులు కడార్ల శ్రీనివాస్, మార్త సంపత్, కే నరసింహ చారి, రాంబాబు, శివ గారలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో.. విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకై పోరాటాలు నిర్మిద్దాం!!!




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి సి, ఐ ఎఫ్ టి యు ఆఫీసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ల 94 వ "వర్ధంతి సభ" పోస్టర్లను శుక్రవారం పి వై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు, ఈ సందర్భంగా తిరుపతి, ధర్మేందర్ లు మాట్లాడుతూ..పి వై ఎల్, పి డి ఎస్ యు ల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 94 వ వర్ధంతి సభలను ఈనెల 23 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా జరపాలని ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, అలాగే సామ్రాజ్యవాదానికి భారత విద్యార్థి నిరుద్యోగులపై ట్రంపు దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలని, బిజెపి మతోన్మాద పాపిష్టి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, పి వై ఎల్, ఐఎఫ్టియు నాయకులు ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, కే మహేందర్, ఈదునూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలని జీఎంకు వినతి పత్రం



**ఓదెల/పెద్దపల్లి మార్చి 21(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని ఓదెల పోత్కపల్లి కొలనూర్ రైల్వే స్టేషన్లో ప్రయాణికుల వసతులు కల్పించాలని రైల్వే జీఎం కు వినతి పత్రం ఇచ్చిన . మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డి రజనీకాంత్ ఈ సందర్భంగా రెడ్డి రజనీకాంత్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో కనీస వసతులు లేవని తాగటానికి నీళ్లు ప్రయాణికులు ఉండడానికి ప్లాట్ఫారం పై షెడ్లు అదేవిధంగా రాత్రిపూట వెలుతురు సౌకర్యం సరిగా లేక రైల్వే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇంతకుముందు ఎన్నోసార్లు రైల్వే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి పురోగతి కనిపించలేదని అందుకోసమే తమరి ద్వారా కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని.రాత్రిపూట ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు దీనికి రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి తప్పకుండా రైల్వే స్టేషన్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని భరోసా కల్పించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ మండల పరిషత్ వైస్ ఎంపీపీ అంబాల కొమరయ్య తో పాటు కాంగ్రెస్ నాయకులు మేకల అనిల్ మేద్చుల్మల వేణు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండంలో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని

**దక్షిణ మధ్య రైల్వే జీఎంకు బిజెపి నేత వినతి పత్రం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్రానికి అతి ముఖ్యమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ రామగుండంలో ఇప్పటివరకు కొన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపకపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి శుక్రవారం రామగుండంలో ఘర్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు వినతి మాత్రం సమర్పించారు. పెద్దంపేట్, కన్నాల, కుందనపల్లి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. రామగుండం రైల్వేస్టేషన్లో నవజీవన్ జైపూర్ ఎక్స్ప్రెస్ గంగా కావేరి గరీబ్ రథ్, స్వర్ణజయంతి హైదరాబాద్ రక్తల్ ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్ తిరుపతి షిరిడి వెళ్లే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**
**తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు**
**10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి , మార్చి- 21 అక్షరం న్యూస్**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేసవి పని వేళలు మార్చాలి

**ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం అందించినలి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్**
**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మార్చి నెలలోనే వేసవి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సింగరేణిలో ఆర్ జీ 1 డివిజన్ లోపనిచేస్తున్న అన్ని ఏరియాలో ఉన్న సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ ఆర్ జీ 1 ఆఫీస్ చాంబర్లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పని వేళలు మార్చాలని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విధులు నిర్వహించాలని ముఖ్యంగా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ పని వేళలు మార్చాలని కోరారు. అలాగే అన్ని విభాగాల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో అగోమ్య చరణంలో కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఉన్నాయని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కార్మికుల వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని సందర్భంగా కోరారు.



# స్టెప్- అప్ హోమ్‌లోన్ గురించి తెలుసా?

## ఎవరికి ప్రయోజనకరం?



సొంతింటి కల నెరవేర్చుకోవడం అంత సులువు కాదు. చాలా మంది సొంతిల్లు కొందామని ప్రయత్నించి.. ఈఎంఐ భారం గురించి ఆలోచించి తమ నిర్ణయాన్ని ఎప్పటికప్పుడు వాయిదా వేస్తుంటారు. ఈలోగా ఇళ్ల ధరలు పెరిగిపోతుంటాయి. దీంతో సొంతింటి కల కలగానే మిగిలిపోతుంటుంది. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ఉండేవారికి ఇలాంటి అనుభవం ఎదురవుతూ ఉంటుంది. భవిష్యత్‌లో వేతనం పెరుగుతుందన్న నమ్మకం ఉన్నా.. అప్పటి వరకు వేచి చూస్తే ఇళ్ల ధరలు అంతకుమించి పెరిగిపోతుంటాయి. అలాంటి వారి కోసమే ఉన్న రుణ సదుపాయం.. స్టెప్- అప్ హోమ్‌లోన్ సాధారణంగా ఓ 25 ఏళ్లకు గృహ రుణం తీసుకుంటే.. మొత్తాన్ని బట్టి నెల నెలా ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. తొలినాళ్లలో ఈఎంఐలో వడ్డీ భాగం అధికంగా, అసలు భాగం తక్కువగా ఉంటుంది. ఏళ్లు గడిచేకొద్దీ చెల్లించే మొత్తంలో ప్రిన్సిపల్ అమౌంట్ పెరుగుతుంటుంది. ఈఎంఐలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. స్టెప్- అప్ హోమ్‌లోన్ విషయంలో ఆరంభంలో ఈఎంఐ మొత్తం తక్కువగా ఉంటుంది. కాలక్రమేణా ఆ మొత్తం పెరుగుతుంటుంది. ఎవరికైనా కెరీర్ ప్రారంభంలో వేతనాలు తక్కువగా ఉంటాయి. తర్వాత పెరుగుతుంటాయి. అలాంటి వారికి ఈ తరహా రుణ విధానం ప్రయోజనకంగా ఉంటుంది. వివిధ బ్యాంకులు ఈ తరహా రుణాలను అందిస్తున్నాయి. స్టెప్ హోమ్‌లోన్ విధానంలో ఈఎంఐ తక్కువగా ఉండడం వల్ల ఎక్కువ రుణ మొత్తంలో పొందేందుకూ వీలుంటుంది. తక్కువ వయసులోనే గృహ రుణాన్ని పొందొచ్చు. దీర్ఘకాలం పాటు చెల్లించే వెసులుబాటు లభిస్తుంది. కెరీర్ ఆరంభంలోనే ఆదాయపు పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. అదే సమయంలో సాధారణ గృహ రుణంతో పోలిస్తే స్టెప్-హోమ్ లోన్ విషయంలో ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావొచ్చు. మీ వేతనంలో ఊహించినంత పెరుగుదల లేకపోతే భవిష్యత్‌లో ఈఎంఐ చెల్లించడంలో భారం కావొచ్చు. ఈ తరహా హోమ్‌లోన్ విధానంలో కాలక్రమేణ ఈఎంఐ మొత్తం తగ్గుతుంటుంది. కెరీర్‌లో మంచి పొజిషన్‌లో ఉండి ఎక్కువ మొత్తంలో ఆర్జిస్తూ.. భవిష్యత్‌లో ఈఎంఐ భారం తగ్గించుకోవాలనుకునే వారికి ఈ తరహా హోమ్‌లోన్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు ఎవరైతే రిటర్మైంట్‌కు మరికొన్నేళ్ల దూరంలో ఉంటారో వారు ఈ ఆప్షన్‌ను పరిశీలించొచ్చు. ఆరంభంలో ఎక్కువ మొత్తంలో ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుందనేది గుర్తుంచుకోవాలి. చివరిగా: గృహ రుణం తీసుకునేటప్పుడు వయసును బట్టి స్టెప్- అప్ లేదా స్టెప్ - డౌన్ రుణాలను పరిశీలించొచ్చు. సాధారణ రుణంతో పోలిస్తే ఎంతవరకు ప్రయోజనం అనేది బేరీజు వేసుకున్నాకే తుది నిర్ణయం తీసుకోవాలి.

# బిజినెస్

## వంటగ్యాస్ ఈకేవైసీకి తుది గడువుపై.. కేంద్ర మంత్రి క్లారిటీ



దిల్లీ: గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ నమోదు ప్రక్రియ చేపట్టాలంటూ కొన్ని నెలల కిందట కేంద్రప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీలను ఆదేశించింది. దీంతో ఎల్‌పీజీ కంపెనీలు ఈ ప్రక్రియను ప్రారంభించాయి. అయితే, గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీని నమోదు చేయాలని కొన్ని కంపెనీలు పట్టుబడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై తాజాగా కేరళ శాసనసభ ప్రతిపక్ష నేత వీడీ సతీశన్.. కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ కి లేఖ రాశారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి.. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చారు. అంతేగాక.. దీని నమోదుకు ఎలాంటి తుది గడువు విధించలేదని స్పష్టం చేశారు. "బోగస్ కస్టమర్లను తొలగించేందుకే చమురు మార్కెటింగ్ సంస్థలు ఈకేవైసీ ఆధార్ అథెంటికేషన్ పక్రియను చేపడుతున్నాయి. గత 8 నెలలుగా ఇది కొనసాగుతోంది. ఎల్‌పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్స్ వివరాలను వెరిఫై చేస్తారు. వారి మొబైల్ ఫోన్లలోని యాప్‌తో వినియోగదారుల ఆధార్ వివరాలను నమోదు చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. లేదా కస్టమర్లు తమ సౌలభ్యం మేరకు దగ్గర్లోని డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌కు వెళ్లి కూడా దీన్ని పూర్తి చేయొచ్చు. దీంతో పాటు చమురు మార్కెటింగ్ సంస్థల యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకొని సొంతంగా కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు" అని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు చమురు సంస్థలు గానీ.. కేంద్ర ప్రభుత్వం గానీ ఎలాంటి తుది గడువు విధించలేదని హర్‌దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఎల్‌పీజీ ఏజెన్సీల్లోనే కచ్చితంగా ఈకేవైసీ నమోదు చేయాలనే నిబంధనేదీ లేదని వెల్లడించారు. వినియోగదారులకు కంపెనీలు ఎలాంటి అసౌకర్యం కలిగించబోవని తెలిపారు.

## 80,100 ఎగువకు సెన్సెక్స్.. 24,350 పైన నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 183 పాయింట్ల లాభంతో 80,143 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 39 పాయింట్లు పెరిగి 24,360 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.50 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో మారుతీ, ఎం అండ్ ఎం, టైటన్, ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. రిలయన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. అక్కడినుంచి సంకేతాలు అందుకున్న ఆసియా మార్కెట్లు నేడు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.61 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.2,867 కోట్ల వాటాలను కొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఒంటినిండా ముళ్లున్న ఈ పండు ఏడాదికి ఒక్కటి తింటే చాలు..

### క్యాన్సర్‌కు రామబాణం, గుండెకు శ్రీరామరక్ష..!

పూర్తి ప్రయోజనాలు, అప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు అంటున్నారు. మీ ఆహారంలో లక్ష్మణ ఫలాన్ని చేర్చుకోవడం సులభం. ఈ పండ్లను తాజాగా తినండి, స్మూతీలలో కలుపుకోవచ్చు. లేదంటే జ్యూస్ గా కూడా తీసుకోచ్చు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ పండు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఇది గుండెపోటులను కూడా నివారిస్తుంది. ప్రకృతి ప్రసాదించిన ఆహార సంపదలో కొన్ని విలువైన రత్నాలు దాగి ఉన్నాయి. వాటి గురించి వింటే మీరు ఆశ్చర్యపోతారు. అలాంటి అద్భుతమైన పండ్లలో ఆకుపచ్చ ముళ్ల పండు ఒకటి. దీనిని ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా శక్తివంతమైన ఆయుధంగా పరిగణిస్తున్నారు. దీని పేరు 'సోర్సోప్' లేదా 'గ్రావియోలా'. దీనినే లక్ష్మణ ఫలం, లేదా హనుమాన్ పండు అని కూడా పిలుస్తారు. ముల్లు కలిగి ఆకుపచ్చ రంగులో ఉండే ఈ పండు బయటి నుండి చూడటానికి గట్టిగా కనిపిస్తుంది. కానీ లోపలి నుండి చూస్తే అది మృదువుగా, జ్యుసిగా, ఉంటుంది. ఆరోగ్యానికి అవసరమైన విలువైన లక్షణాలతో నిండి ఉంటుంది. దీని ఆకులు, పండ్లు, విత్తనాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే అద్భుతమైన సామర్థ్యాలను కలిగి ఉంటాయి. మధ్య, దక్షిణ అమెరికాలో సాంప్రదాయ వైద్యంలో భాగమైన ఈ పండు ఇప్పుడు దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం వార్తల్లో నిలిచింది. క్యాన్సర్‌తో పోరాడటం నుండి గుండెపోటును నివారించడం వరకు దీనికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. లక్ష్మణ పండు స్ట్రాబెర్రీ, అరటిపండు మిశ్రమం లాంటి రుచిని కలిగి ఉంటుంది. దీని గుజ్జు చాలా క్రీమీగా ఉంటుంది. పోషకాల విషయానికొస్తే ఒక కప్పు లక్ష్మణ పండులో 148 కేలరీలు, 7.42 గ్రాముల ఫైబర్, 37.8 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉన్నందున, ఇది మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం, పరాన్నజీవి ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు వంటి సమస్యలకు చికిత్స చేయడానికి లక్ష్మణ పండును ఉపయోగిస్తారు. క్యాన్సర్‌తో పోరాడడంలో లక్ష్మణ పండు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జర్నల్ ఆఫ్ మెడిసినల్ కెమిస్ట్రీలో ప్రచురితమైన ఒక అధ్యయనంలో లాక్టోబాసిల్లస్‌లోని సమ్మేళనాలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో కీమోథెరపీ కంటే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటాయని కనుగొన్నారు. 2016లో 'సైంటిఫిక్ రిపోర్ట్స్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం, ప్రోస్టేట్ క్యాన్సర్‌పై లక్ష్మణ పండు ప్రభావాన్ని చూపించింది. ఈ అధ్యయనం ఎలుకలపై జరిగింది. 2024 సమీక్షలో లక్ష్మణ పండ్లు క్యాన్సర్ కణాలను చంపే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కనుగొన్నారు. ఇది వాపును తగ్గిస్తుందని చెబుతారు. ఇందులో ఉండే అసిటోజెనిన్లు, ఆల్కలాయిడ్స్ మరియు ఫ్లేవనాయిడ్లు వంటి సమ్మేళనాలు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అయితే, లక్ష్మణ పండు కూడా కొన్ని దుష్ప్రభావాలను కలిగి ఉంటుంది. 2022 అధ్యయనం ప్రకారం, అధిక స్థాయిలో అసిటోజెనిన్‌లు నరాలకు విషపూరితం కావచ్చని, పార్కిన్సన్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించింది. దాని పూర్తి ప్రయోజనాలు, అప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు అంటున్నారు. మీ ఆహారంలో లక్ష్మణ ఫలాన్ని చేర్చుకోవడం సులభం. ఈ పండ్లను తాజాగా తినండి, స్మూతీలలో కలుపుకోవచ్చు. లేదంటే జ్యూస్ గా కూడా తీసుకోచ్చు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ పండు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఇది గుండెపోటులను కూడా నివారిస్తుంది.



## రోజూ పెరుగు తింటున్నారా.. అయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!



పెరుగు...దాదాపు అందరూ ఇష్టంగా తింటూ ఉంటారు. ఇక వేసవిలో అయితే, పెరుగు డిమాండ్ ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం చాలా మంది పెరుగు, మజ్జిగను తీసుకుంటారు. అయితే, ఇలా ఏదో ఒక రూపంలో రోజూ పెరుగు తీసుకుంటే శరీరంలో ఎలాంటి మార్పులు కలుగుతాయో పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం...పెరుగు తినడం వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగులోని కాల్షియం, విటమిన్లు, కేలరీలు, ప్రోటీన్ శరీరానికి సరైన పోషణను అందిస్తాయి. పెరుగు కాల్షియం, విటమిన్లు %దీ2, దీ%12, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి. అంతేకాదు..పెరుగు తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగు చుండ్రుతో సహా అనేక జుట్టు సమస్యలను తగ్గిస్తుంది.

## చికెన్ కూర



వాతావరణం చల్లగా మారుతున్నప్పుడు మసాలా కూరలు తినాలనిపించడం సహజం. అవి కూడా చికెన్‌తో అయితే... ఇంక తిరుగేముంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా ఇలా రకరకాలుగా చికెన్ వెరైటీలు చేసుకుని ఆస్వాదిస్తే ఎలా ఉంటుందంటారూ...

### కడాయి చికెన్

**కావలసినవి:** చికెన్: అరకేజీ, ఉల్లిపాయ ముక్కలు: ముప్పావుకప్పు, టొమాటో గుజ్జు: ఒకటింబావు కప్పు, అల్లంవెల్లుల్లి పేస్టు: టేబుల్‌స్పూను, క్యాప్సికం: ఒకటి, కారం: చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, జీలకర్ర: అరచెంచా, గరంమసాలా: చెంచా, వెన్న: టేబుల్‌స్పూను, నూనె: పావుకప్పు.

**మసాలా కోసం:** దనియాలు: టేబుల్‌స్పూను, సోంపు: చెంచా, లవంగాలు: రెండు, దాల్చినచెక్క: చిన్నముక్క, యాలకులు: మూడు, మిరియాలు: పావుచెంచా, ఎండుమిర్చి: రెండు. **తయారీ విధానం:** మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి జీలకర్ర, సగం ఉల్లిపాయముక్కలు, అల్లంవెల్లుల్లిపేస్టు వేయించి చికెన్ వేయాలి. ఇందులో కారం, పసుపు, తగినంత ఉప్పు, గరంమసాలా, చేసిపెట్టుకున్న మసాలా రెండు పెద్ద చెంచాలు, టొమాటో గుజ్జు వేసి కలిపి మూత పెట్టాలి. చికెన్ ముప్పావువంతు ఉడికాక దింపేయాలి. మరో కడాయిని స్టవ్‌మీద పెట్టి వెన్న వేసి క్యాప్సికం ముక్కలు, మిగిలిన ఉల్లిపాయముక్కలు వేయించి చికెన్ కూర వేసి కలపాలి. చికెన్ పూర్తిగా ఉడికాక స్టవ్ కట్టేస్తే చాలు.

# గుమ్లాపూర్ జడ్పీఎచ్ఎస్ పాఠశాల కి వంట సామాగ్రి అందచేత

**వంట సామాగ్రి ని అందచేసిన తహసీల్దార్ నవీన్ కుమార్**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 21 (అక్షరం న్యూస్)

ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించగా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రి పాడైపోయిందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,ఆకుల సతీష్, పెరుమండ్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 21/అక్షరం న్యూస్:ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో వెల్లుట్లపేట రేపల్లె వాడ గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శు క్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు కురుమ సాయిబాబా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించా రు అన్నసాగర్ గ్రామానికి15 లక్షలు రేపల్లె వాడ గ్రామానికి 5లక్షలనిధులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంజూరు చేశారు ఈ కార్యక్రమంలోఎల్లారెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమసాయిబాబా అన్న సాగర్ రేపల్లెవాడ గ్రామఅధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యక ర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు తమ గ్రామా లకు నిధులను మంజూరు చేసి రోడ్డు సౌక ర్యాన్ని కల్పించినందుకు గ్రామస్తులు ఎమ్మె ల్యేకుకృతజ్ఞతలు తెలిపారు

# చొప్పదండి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన మామిడాల సురేందర్



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 21( అక్షరం న్యూస్) చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా మామిడాల సురేందర్ శుక్రవారం రోజున పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఎస్ఐగా పనిచేసిన గొల్లపెల్లి అనూష స్థానంలో చొప్పదండి ఎస్సై గా మామిడాల సురేందర్ శుక్రవారం రోజు పదవీ బాధ్యతలు తీసుకున్నారు.

# మహానీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

**మహాత్మా జ్యోతిరావుపూలే జయంతోత్సవ కమిటీ నూతన అధ్యక్షులు బండారి శంకర్**



రంగారెడ్డి /రాజేంద్ర నగర్/ గండిపేట్ /మార్చి 21/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ లో మహానీయుల జయంతోత్స వాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని మహాత్మా జ్యోతిరావుపూలే జయంతోత్సవ కమిటీ నూతన అధ్యక్షులు బండారి శంకర్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు సమావేశం నిర్వహించారు. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే కృష్ణమాచారి మాజీ కమిటీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కే యాదయ్య, అడికే అర్జున్, భంగి శ్రీను, రఘుగౌడ్ ల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాంపల్లి కి చెందిన బండారి శంకర్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ముదుమాల శ్రీకాంత్ ముదిరాజ్, కోశాధికారులుగా పుంజాల శ్రీనివాస్ గౌడ్, వర్కలా చందు, మీడియా సెల్ కన్వీనర్ గా బుడిగెల బాబురావులను ఎన్నుకున్నారు.

# విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి

**ఎల్లారెడ్డి డీఎస్ పి: శ్రీనివాస్ రావు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 21/అక్షరంన్యూస్: విద్యార్థులు నిర్భయంగా ప రీక్షలు రాయాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివా సరావుఅన్నారు శుక్రవారం ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోనిఆదర్శ పాఠశాలలోపదవతరగ తి పరీక్ష ఏర్పాట్లనుసిబ్బందితో కలిసి సంద ర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా పరీక్ష కుహాజరైనవిద్యార్థులకు ఆయన శుభాకాం క్షలు తెలిపి ఎటువంటి ఒత్తిడికిలోను కా కుండానిర్భయంగాపరీక్షలురాయాలని సూ చించారు పరీక్షల నిర్వహణనుసమీక్షిస్తూ అధికారులకు అవసరమైన పలు సూచన లను అందించారు పరీక్షాహాలులో భద్రతా ఏర్పాట్లువిద్యార్థుకు అందుతున్న సౌకర్యా లు ప్రశాంతవాతావరణాన్ని పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారుపరీక్షలు నిష్పక్షపాతం గా సాగేందుకు పోలీసుసిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఆదేశించారు డీఎస్పీతో పా టు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నా యక్ ఎస్సై బొజ్జ మహేష్ పోలీసు సిబ్బంది కూడా పర్యటించి పరీక్షా కేంద్రాల పరిస్థితు లను సమీక్షించారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్ష లు రాసేందుకుపూర్తి భద్రతఏర్పాట్లు కల్పిం చామని అధికారులు తెలిపారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ ఉపా ధ్యాయబృందం పరీక్ష నిర్వహణ అధికారు లు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 21: మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 128, నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130, వెల్ది మోడల్ స్కూల్లో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలో మొత్తం 398 మంది విద్యార్థులకు గాను అందరు పరీక్షలకు సకాలంలో హాజరయ్యారని ఎంఈవో రఘునందన్ రెడ్డి తెలిపారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 21/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎ మ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేర కు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలైన రుద్రారం కళ్యాణి అడవి లింగాల తండా శి వాపూర్ తదితర గ్రామాల కళ్యాణ లక్ష్మి ల బ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా కాం గ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ చెక్కులను అందజే శారు ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెం కట్ రామ్ రెడ్డి ఈశ్వర్ గౌడ్ నాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పీడీఎస్ బియ్యం పట్టివేత



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి - 21(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం లో నామాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య అనే వ్యక్తి తన వ్యక్తిగత టివి ఎస్ ఎక్సల్ పైన విక్రయించడానికి, చట్టవిరుద్దంగా రవాణా చేస్తున్న బియ్యం ను పట్టుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# హనుమాన్ మాలధారణ భక్తులకు బిక్ష, పండ్లు వితరణ

**సామజిక సేవకుడు పొన్నాల నాగరాజు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 21:

రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలోని హనుమాన్ మాల దారణ స్వాములకు సామజిక సేవకుడు పొన్నాల నాగరాజు సంధ్య దంపతులుబిక్ష, పండ్లు వితరణ చేయడం జరిగింది. శుక్రవారం పొన్నాల నాగరాజు సంధ్య దంపతులు గ్రామంలోని 40మంది హనుమాన్ మాల ధారణ భక్తులకు బిక్ష, పండ్లు పంపిణి చేయగా.. ప్రతీ సంవత్సరం భక్తులకు సేవా కార్యక్రమలు చేయడం జరుగుతుందని, వారి కుటుంబ సభ్యులకు హనుమాన్ కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు మండేలాగూడెం హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 21/అక్షరంన్యూస్: మండల కేంద్రంలో శుక్రవా రం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా ల మోడల్ స్కూల్ సాంఘిక సంక్షేమ రెసిడె న్షియల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష లు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి ఇం దులో 703 విద్యార్థులకు గాను మొత్తం 7 03 విద్యార్థులు పరీక్షలకుహాజరయ్యారు ఇందులో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 238మోడల్ స్కూల్216 సాం ఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో 2 49మందివిద్యార్థులు పరీక్షకు హజరైనట్లు మండల విద్యాధికారి ఏ వెంకటేశం తెలిపా రు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్షలుజరుగుతున్న సెంటర్లలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తని ఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు

# దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ముత్యాల దేవేందర్ కుమారుడు సాయి చరణ్ఇటీవల కేరళ లో బోటు అదుపు తప్పి నీటి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. మరణానికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనోధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వీరి వెంటౘ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, తలారి నర్సయ్య,నరేష్, బాను,తదితరులు ఉన్నారు

# నూతన అధ్యాపకులకు సన్మానం

**కళాశాల ప్రిన్సిపల్: డాక్టర్ నిజాం**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 21/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిప్రభుత్వజూనియర్ కళాశాలలోనూతనంగానియామకంపొంది విధులకు హాజరైన హిస్టరీ అధ్యాపకులు శ శికుమార్ ఎకనామిక్స్ అధ్యాపకురాలు హా రిక వృక్షశాస్త్రఅధ్యాపకులురాకేష్ వాణిజ్య శాస్త్రఅధ్యాపకులుబానోత్ సుమన్ లను శు క్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిజాం సి బ్బందితో కలిసి శాలువాలతో ఘనంగా స న్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు సతీష్ కుమార్ విశాల్ రమేష్ రాములు నాగయ్య అహ్మద్ హుస్సేన్ బూదయ్య శ్రీ నివాస్ రహీమ్ సంగయ్యా తదితరులు పా ల్గొన్నారు

# ఎపిలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

**డిజిపి ఆదేశాలతో ఈగిల్ బృందాల తనిఖీలు**

విజయవాడ,మార్చి21(అక్షరం న్యూస్ )

:ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

# దక్షిణాధిపథ్య రాజకీయం !





మార్చి -21(అక్షరం న్యూస్ )

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమి లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

**డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ**

**సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల**



చెన్నై,మార్చి -21(అక్షరం న్యూస్ )

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా

హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

## హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

- **సిబిఐ విచారణకు బిజెపి పట్టు**
- **విచారణలో దోషులను వదలోమన్న సిఎం**

బెంగళూరు,మార్చి2అక్షరం న్యూస్ )

కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష భాజపా నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ..

స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని.. చట్టప్రకారం దోషులకు తప్పక శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. ఉన్నతస్థాయి కమిటీ-తో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ అసెంబ్లీలో భాజపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. దీంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీ-వల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే

అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటు-న్నారని పేర్కొన్నారు.

## సూడాన్‌లో రాజకీయ అనిశ్చితి

**అధ్యక్షభవనాన్ని స్వాధీనం చేసుకున్న సైన్యం**

న్యూఢిల్లీ,మార్చి21 అక్షరం న్యూస్ )

దాదాపు రెండేళ్ల తర్వాత సూడాన్ సైన్యం ఖార్టూమ్‌లోని అధ్యక్ష భవనాన్ని ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఆర్‌ఎస్‌ఎఫ్ వర్గాలు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. దాదాపు రెండేళ్ల క్రితం రాజధాని ఖార్టూమ్‌లో భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది. దీంతో ఆ నగరంలోని చాలా ప్రాంతాలను ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. తాజాగా ఈ ప్రదేశంపై పట్టు- సాధించడం సైన్యానికి అతిపెద్ద విజయమనే చెప్పొచ్చు. ఇటీ-వల ఆర్మీ మధ్య సూడాన్‌లోని ప్రాంతాల్లో వరుసగా విజయాలు సాధిస్తోంది. గురువారం రిపబ్లికన్ ప్యాలెస్ వద్ద డ్రోన్లు, యుద్ధ విమానాలు దాడులు చేశాయి. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన.. రెండు బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈవిషయమై సైన్యాధినేత అబ్దుల్ ఫతాఅల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు.. తీవ్రస్థాయికి చేరడంతో అంతర్యుద్ధం మొదలైంది. ఆ తర్వాత అధ్యక్ష భవనం, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి వాటిని ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. ఇక ఈ యుద్ధాన్ని ఆపేందుకు యత్నించిన ఐరాస సంస్థలను కూడా దేశం వీడేలా చేశారు.

## సత్యానికి ఓటమి తాత్కాలికమే !

## (ఆధ్యాత్మికచింతన )

తిరుమల,మార్చి21 సత్యానికి తాత్కాలిక ఓటమి ఉంటుంది. అయితే శాశ్వత కీర్తిని మాత్రం పొందుతుంది. మన పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు ఇదే చెబుతున్నాయి. సత్యం మరచిన వారు సమాజంలో అరచకాలకు పాల్పడతారు. సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింప బడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి. అప్పుడే మనిషి సుఖశాంతులతో జీవించగలడు.

## నారా దేవాన్ష్ పుట్టినరోజు


**శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం**

తిరుమల,మార్చి21అక్షరం న్యూస్ )

టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్ష్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. కాగా దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏడాది తిరుమలలో ఒక్క రోజు అన్నదానానికి అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే.

# చిత్రోదయం

## మత్తెక్కిస్తున్న వామికా గబ్బి



సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.

## సోషల్‌మీడియాలో ఫొటోలతో మేఘాఆకాశ్ హల్‌చల్



టాలీవుడ్ హీరోయిన్ మేఘా ఆకాష్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా సినిమాల్లో సైలెంట్ అయిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఏ అమ్మడి అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది ఈ బ్యూటీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కాగా.. అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది మేఘా. మొదటి సినిమాతోనే తెలుగు అడియన్స్ కు దగ్గరైంది. కానీ ఆ తర్వాత కథానాయికగా అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ మూవీ తర్వాత మరోసారి నితిన్ సరసన ఛల్ మోహన్ రంగ చిత్రంలో నటించినప్పటికీ ఈ మూవీ కూడా నిరాశపరిచింది. కానీ నటన పరంగా మేఘా ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు తెలుగులో ఆఫర్స్ రాకపోవడంతో కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే టాప్ హీరోయిన్‌గా మారింది. అప్పుడప్పుడు తెలుగులో ఒకట్రెండు చిత్రాల్లో మెరిసింది. కొన్నాళ్లు గ్యాప్ తీసుకున్న మేఘా ఆకాష్ రాజా రాజ చోర.. డియర్ మేఘా, గుర్తుందా శీతాకాలం, ప్రేమదేశం, రావణాసుర, మనుచరిత్ర వంటి చిత్రాల్లో నటించింది. ఈ సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ మేఘాకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. సోషల్ మీడియాలో నిత్యం ఏదోక ఫోటో షేర్ చేస్తూ ఫాలోవర్లకు టచ్‌లో ఉంటుంది.

## అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయది ఒకటే అందం



టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్స్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపోగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.

# ఆ స్టార్ హీరో నాకన్నా చిన్నపిల్లాడిలా కనిపిస్తాడు : జాన్వీకపూర్







బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఈ బ్యూటీ దేవర సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ మెప్పించి మంచి మార్కులు కొట్టేసింది జాన్వీ. ఇక ఇప్పుడు ఈ అమ్మడు దేవర 2లో నటిస్తుంది. అలాగే రామ్ చరణ్ తోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆయన వయసు రోజు రోజుకు తగ్గుతుంది అని చెప్పుకొచ్చింది. ఇంతకూ ఆ స్టార్ హీరో ఎవరో తెలుసా.? మీరు గెస్ చేసే ఉంటారు ఆయన ఎవరో కాదు సూపర్ స్టార్ మహేష్ బాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మహేష్ గురుంచి జాన్వీ మాట్లాడింది. మహేష్ బాబు గురించి మాట్లాడుతూ.. ఆయనకు వయసు అవ్వదు. ఆయనకు రోజు రోజుకు వయసు తగ్గిపోతుంది. ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. కొన్నిసార్లు నా కన్నా చిన్నవాడిగా కనిపిస్తారు అని తెలిపింది జాన్వీ. ఈ కామెంట్స్ ను మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే ఒడిశాలో షూటింగ్ పూర్తి చేశారు టీమ్. అలాగే జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.

# పనవ్‌కళ్యాణ్ సినిమాలు చేయాలని కోరుకోకూడదు

### నిర్మాత నాగవంశీ ఇంట్రెస్ట్ వ్యాఖ్యలు




టాలీవుడ్ హీరో పవన్ కళ్యాణ్ సినిమాలలో ఉన్నప్పుడు కూడా ప్రజల కోసం ఎంతో కొంత చేయాలని తపన పడ్డాడు. రాజకీయాలలోకి వచ్చిన పదేళ్ల తర్వాత అఖండ మెజారిటీతో గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్నికల ముందు ఓవైపు సినిమా షూటింగులు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడిపిన పవన్ ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ కార్యక్రమాలతోనే బిజీగా ఉన్నారు. అయితే ముందు కమిటైన సినిమాలని పూర్తి చేసేందుకు చాలా కష్టపడుతున్నాడు. ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేస్తారా లేదా అనే సందేహం కూడా ఉంది. అయితే ఆయన రానున్న రోజులలో సినిమాలు చేస్తారా, లేదా అనే దానిపై అందరిలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కెరీర్ పై నిర్మాత నాగవంశీ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన తాజా చిత్రం 'మ్యాడ్ స్క్వేర్ మార్చి 28న రిలీజ్ కాబోతున్ననేపథ్యంలో ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే నాగవంశీతో చిత్ర యూనిట్ ఓ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ సందర్భంగా సితార బ్యానర్ లో 50వ సినిమా పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్ లలో ఎవరితో చేస్తారని వంశీని హీరో సంగీత్ శోభన్ ప్రశ్నించడంతో దానికి నాగ వంశీ ఆసక్తికర సమాధానం చెప్పారు. పవన్ ఈ రాష్ట్రానికి దేశానికి ఏం చేస్తాడనేది కోరుకోవాలి కానీ, సినిమా చేయాలని కోరుకోకూడదని అన్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలలో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకోవాలే తప్ప ఆయన మనతో సినిమా చేయాలని కోరుకోకూడదు. పవన్ మంచి పొజీషన్‌కి వెళ్లి మన రాష్ట్రానికి ఏం చేస్తాడు.. దేశానికి ఏం చేస్తాడు అని మనం అందరం అనుకోవాలి. అయితే సితార ఎంటర్టైన్మెంట్స్ లో ఎంత త్వరగా 50వ సినిమా జరిగితే, అది తారక్ తోనే జరగాలని నేను భావిస్తున్నాను అని నాగవంశీ అన్నాడు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ ఇండస్ట్రీలో కూడా చర్చనీయాంశం అయ్యాయి. నిజంగానే పవన్ సినిమాలకి గుడ్ బై చెప్పేస్తాడా అని ఆలోచనలు చేస్తున్నారు.

## గృహహింసపై ఆల్బమ్ రిలీజ్ చేసిన ధనశ్రీవర్మ



టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్‌తో ధనశ్రీ వర్మ విడిపోయిన విషయం తెలిసిందే. వీరికి ముంబైలోని ఫ్యామిలీ కోర్టు గురువారం విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీకి భరణం కింద రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు చాహల్ ఇప్పటికే అంగీకరించారు. ఈ మొత్తంలో ఇందులో రూ. 2.37 కోట్లు చెల్లించాడు కూడా. కాగా, దంత వైద్యురాలైన ధనశ్రీ వర్మను 2020 డిసెంబర్ 22న చాహల్ పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. ఇదిలావుంటే చాహల్‌తో విడిపోయిన కొద్ది గంటల్లోనే కొత్త ఆల్బమ్‌ను విడుదల చేసింది ధనశ్రీ వర్మ. తన తాజా మ్యూజిక్ వీడియో దేఖా జీ దేఖా మైనే ఆల్బమ్‌ను టీ-సిరీస్ యూట్యూబ్ ఛానల్ మార్చి 20న విడుదల చేసింది. ఈ పాట చూస్తే.. రాజ కుటుంబంలోకి కోడలిగా వెళ్లిన ధనశ్రీ అక్కడ తన భర్తతో గృహ హింసతో పాటు శారీరక, మానసిక హింసను ఎదుర్కొంటున్నట్లు చూపించారు మేకర్స్. భర్తతో విసిగిపోయిన ఆ యువతి చివరికి అతడిని వదిలిపెట్టి స్వేచ్ఛగా బయటకి వెళుతున్నట్లు ఆల్బమ్‌లో ఉంది. అయితే ఈ వీడియో ధనశ్రీ వర్మ నిజ జీవితానికి దగ్గరగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ఈ పాటను విమర్శిస్తూ.. విడాకుల రోజున ఇలాంటి పాటను విడుదల చేయడం ఉద్దేశపూర్వకంగా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు.




## సమంతకు ఓటీటీ అవార్డు

టాలీవుడ్ స్టార్ నటి సమంతకు ఓటీటీ ఉత్తమ నటి అవార్డు దక్కింది. సామ్ నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ' లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతను ఈ పురస్కారంతో సత్కరించింది. దీన్ని గెలుచుకోవడంపై సామ్ సంతోషం వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్ వల్లే తాను ఈ సిరీస్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగినట్లు చెప్పుకొచ్చింది. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపింది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు సామ్ చెప్పుకొచ్చింది.

# క్రీడోదయం

## టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కలు చూపించిన కీర్తిసురేష్



టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సీటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## నేను వోడ్కాను తప్పితే.. దేనినీ ప్రమోట్ చేయను : రాంగోపాల్‌వర్మ



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వివాదం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలతో పాటు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. అయితే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించాడు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం శారీ. యథార్థ సంఘటనల ఆధారంగా వస్తున్న ఈ చిత్రంలో ఆరాధ్య దేవి కథానాయికగా నటిస్తుంది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా.. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆర్వీప్రొడక్షన్స్ పతాకంపై రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 04న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్.

ఈ వేడుకలో ఆర్జీవీ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ గురించి మాట్లాడుతూ.. నేను బెట్టింగ్ యాప్స్ గురించి తెలియదు. ఎందుకంటే ఇంతకుమందు కూడా నేను ఎటువంటి యాడ్‌లలో నటించలేదు. అలాగే నా సోషల్ మీడియా అకౌంట్స్‌ని కూడా ప్రమోషన్‌కి వాడలేదు. ఒకవేళ నేను ప్రమోట్ చేయాలి అనుకుంటే వోడ్కానే ప్రమోట్ చేస్తా.. బెట్టింగ్ యాప్స్ కాదు. ఎందుకంటే కొన్ని ప్రమోట్ చేయాలంటే అవి లీగలా కాదా అనేది ఎవరికి తెలిసి ఉండదు. ప్రభుత్వం ఇవి లీగల్ అని ప్రజలకు అవగాహన కల్పించాలి. స్టార్ నటులను తీసుకుంటే బెట్టింగ్ యాప్స్ కాకుండా చాలా బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తూ ఉంటారు. అవి లీగల్ అని ఎలా తెలుస్తది. సడన్‌గా ఒకరోజు వచ్చి అవి ప్రమోట్ చేయడం నేరం అంటారు. ఇలాంటివి చేసే ముందు ప్రభుత్వం అవేర్‌నెస్ క్రియేట్ చేయాలంటూ ఆర్జీవీ చెప్పుకోచ్చాడు.

# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

### సందడి చేయనున్న బాలీవుడ్ స్టార్లు, సింగర్స్!

### శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్?లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్?గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్?ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్?ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్?కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్?లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్?లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్?లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్?లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్?గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.



# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

### ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %ఖూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్‌లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్‌లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ప్యాన్స్ పార్క్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్‌టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్-పెయింటింగ్ జోన్‌లు, రెప్లికా డగౌట్‌లు, చీర్-ఓ-మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్‌తో ఈ ఫ్యాన్‌ప్యార్కులు సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టును ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి మూలకు ఐపీఎల్ థ్రిల్‌ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్‌లో మొదటి ఫ్యాన్ పార్క్‌లు రోహ్‌తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్‌టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్‌లో ఉంటే రెండోది వరంగల్‌లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్‌తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్‌ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు %ఖూా% ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని %ఖూా% ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... "%ఖూా% ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు %ఖూా% థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. %ఖూా% అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, %ఖూా% మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.

# కొలకత్తాలో భారీ వర్షాలు

- ఐపీఎల్ ఫస్ట్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం
- ఆరెంజ్ అలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ

ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఐపీఎల్ 2025 తొలి మ్యాచే జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 22న కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ జరిగబోదని తెలుస్తోంది. గురువారం నుంచి ఆదివారం వరకు భారీ వర్షాలు, పిడుగులతో కూడిన వర్షాలు పడనున్న నేపథ్యంలో శనివారం ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు లేవని తెలుస్తోంది. మ్యాచ్ రోజు సాయంత్రం.. దాదాపు 90 శాతం భారీ వర్షం పడే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆరెంజ్ అలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ, దాన్ని యెల్లో అలెర్టు కు మార్చనుంది. ఇక ఇరుజట్ల మధ్య కనీసం ఫలితం తేలేంత సమయం కూడా మ్యాచ్ జరిగే అవకాశం లేదని సమాచారం. గత సీజన్ లో విజేతగా నిలిచిన కోల్ కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. సొంతగడ్డ ఈడెన్ గార్డెన్స్ లో జరిగే తొలి మ్యాచే రద్దు కానుడటంపై ఆ జట్టులో కాస్త ఆందోళన నెలకొంది. అయితే ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ కావడంతో అందరి దృష్టి ఈ మ్యాచ్ పైనే నెలకొంది. ఇప్పటికే ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. సింగర్ శ్రేయా ఘోషల్, నటి దిశా పటానీ, పాట, ఆటలతో అభిమానులను ఉర్రుతలూగించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఈ ఏర్పాట్లపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇక మెగాటోర్నీలో మూడో టైటిల్ సాధించిన కోల్ కతా .. సొంతగడ్డపై శనివారం జరిగే మ్యాచ్ లో శుభారంభం చేయాలని భావించింది. అయితే వరుణుడు మాత్రం మ్యాచ్ కు అడ్డింకిగా మారే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు మూడుసార్లు రన్నరప్ ఆర్సీబీ కూడా ఈ మ్యాచ్ పై ఆశలు పెట్టుకుంది. తొలి మ్యాచ్ లో గెలిచి సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే తాజాగా రద్దు మాట వినిపస్తుండటంతో ఆ జట్టులోనూ గుబులు నెలకొంది. ఇక ఐపీఎల్లో కోల్ కతాకు కలిసి రావడం లేదు. తొలి మ్యాచ్ కు వరణుడి గండం ఉండటంతో వచ్చేనెల 6న జరిగే మ్యాచ్ కు వేరే స్టేట్ కు షిఫ్ట్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో కోల్ కతా ఈ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే ఏప్రిల్ 6న శ్రీరామనవమి ఉండటంతో మ్యాచ్ నిర్వహణ భద్రతా ఏర్పాట్లు తమ వల్ల కావని బెంగాల్ పోలీసులు చేతులెత్తేశారు. దీనిపై సమీక్షించిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడు స్నేహాశీష్ గంగూలీ.. మ్యాచ్ ను అసోంలోని గువాహటికి తరలించే అవకాశమున్నట్లు పేర్కొన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో మ్యాచ్ ను రీ షెడ్యూల్ చేసే అవకాశం లేదని, అందుచేత మ్యాచ్ ను తరలించనున్నట్లు తెలిపారు. నవమి రోజున బెంగాల్లో దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు జరుగుతాయని, ముందస్తుగా బీజేపీ నాయకుదు సువేందు అధికారి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ రోజు మ్యాచ్ భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గతేడాది కూడా ఇలాంటి సమస్యే ఎదురైతే మ్యాచ్ రీ షెడ్యూల్ చేశారు. కానీ ఈసారి మ్యాచ్ ను షిఫ్ట్ చేయడానికే మొగ్గు చూపుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609